# బెజ్జూర్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**ప్రజానావ, బెజ్జూర్ :** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సిర్పూర్ అసెంబ్లీ నియోజకవర్గం బెజ్జూర్ బ్లాక్ - ఏ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి చిత్రపటానికి ఆవిష్కరించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిన రోజు సోనియా గాంధీ పుట్టిన రోజు దేశానికి, ప్రత్యేక రాష్ట్రానికి ప్రత్యేక పండగ రోజఅన్నారు. సోనియాగాంధీ జన్మదినం రోజున రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి దినోత్సవంగా నిర్వహించడం సంతోషమైన విషయమని తెలిపినారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 13 హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ప్రజా మన్ననలు పొందుతూ ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేద ప్రజల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ రాజ్యంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొడప విశ్వేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామల రాజన్న, రంగు సురేష్ గౌడ్, దూగుంట శైలజ చారి, గుమ్ముల శ్రీనివాస్, ఔత్కార్ లక్ష్మణ్, కొట్రంగి శంకర్, వసాకే విజయ్, కుమ్మరి పోశం, గాండ్ల పోశం మహిళలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తైక్వాండోలో విద్యా భారతి పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**ప్రజానావ, తాండూర్ :** మంచిర్యాల జిల్లా లక్షెటిపేటలో ఆదివారం జరిగిన నాల్గో స్టేట్ లెవెల్ ఓపెన్ టు ఆల్ స్టైల్ కరాటే కుంగ్ ఫూ ఛాంపియన్‌షిప్‌పోటీల్లో మంచిర్యాల జిల్లా తాండూరు మండలం విద్యా భారతి హై స్కూల్ కు చెందిన పలు విద్యార్థులు పాల్గొని బహుమతులు సాధించారు. 9 ఏండ్ల కటాస్ విభాగంలో కోట లక్ష్మీ నిహారిక గోల్డ్ మెడల్, పదేండ్ల కటాస్ విభాగంలో పులగం నందిత గోల్డ్ మెడల్, 13 ఏండ్ల కటాస్ విభాగంలో కామని నక్షత్ర దీపిక గోల్డ్ మెడల్, 11 ఏండ్ల స్పారింగ్ విభాగంలో రాజ్ పురోహిత్, ధన రూప్ సింగ్ బ్రాంజ్ మెడల్, 12 ఏండ్ల స్పారింగ్ విభాగంలో సార్ల మోక్షిత్ గోల్డ్ మెడల్, కస్తూరి శివ చరణ్ బ్రాంజ్ మెడల్, 13 ఏండ్ల స్పారింగ్ విభాగంలో గందేశ్రీ విశ్వక్ తేజ్ గోల్డ్ మెడల్ సాధించారు. బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్ కుమార్, ప్రిన్సిపల్ సరోజినీ, పీఈటీలు ఉపాధ్యాయుల బృందం, ప్రెసిడెంట్ చిరంజీవి, కరాటే మాస్టర్ సెక్రెటరీ రాజేష్ , ఇన్స్ట్రక్టర్ ఇప్ప శ్రావణి లు విద్యార్థులను అభినందించారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన



**ప్రజానావ, నర్సాపూర్ జి :** విద్యార్థులు విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని బాధ్యతగా హెల్మెట్ ధరించాలని లైసెన్స్ లేకుండా వాహనం నడపడం మద్యం సేవించడం పరిమితికి మించి వాహనంలో ప్రయాణించడం నేరమని విద్యార్థులకు హితబోధ చేశారు. మైనర్ డ్రైవింగ్ కూడా మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం నేరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్ రావు తో పాటు కానిస్టేబుల్ చవాన్ కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థుల సత్తా



**ప్రజానావ, నేరడిగొండ:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలంలో మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి ఎస్జిఎఫ్ అండర్ 17 సాఫ్ట్ బాల్ పోటిల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాలికల జట్టు ప్రతిభ కనబర్చి కాంస్య పథకాలు సాధించారు. ఈ జట్టులో కేజీబివి నేరడిగొండకు చెందిన విద్యార్థులు రాణించారని కేజీబివి ప్రత్యేక అధికారి రజిత సోమవారం విలేకరుల తెలిపారు. ఈ సందర్బంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించారన్నారు.

# ఇచ్చోడ బస్ స్టాండ్‌పరిశీలన

**ప్రజానావ, నేరడిగొండ(ఇచ్చోడ):** మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ను ఆదిలాబాద్ డిఎం కల్పన సందర్శించి పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడి.. ఈ బస్టాండ్ గురించి ఆరా తీసి స్పందన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ,స్థానిక ఎమ్మెల్యే మాట్లాడి త్వరలో ఇక్కడ అన్ని సౌకర్యాలు కల్పించబడతాయని ఆమె తెలిపారు. అలాగే లోకల్ ఆటో డ్రైవర్ల కు.. బస్సులకు అడ్డంగా ఆటోలు నిలుపువద్దని ఆమే సూచించారు. ప్రయాణికులను ఇబ్బంది పెట్టవద్దని అన్నారు. ఆమే వెంట ఆర్టీసీ కంట్రోలర్ అధికారులు విష్ణు, వందన, నారాయణ తదితరులు ఉన్నారు.



# తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీనే..



**ప్రజానావ, తిర్యాణి:** తిర్యాణి మండలంలోని సోమవారం సోనియా గాంధీ 78 జన్మదిన వేడుకలను ఘనంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిత్తారిసాగర్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నయినా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఆంధ్ర ప్రాంత పాలకులను ఎదిరించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు. తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ నే అని తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరచిపోలేరని వారు అన్నారు. ప్రజల కష్టాలను తెలుసుకున్న పార్టీ ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ దరన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు ఆరు గ్యారెంటీలు తో పాటు మరెన్నో సంక్షేమ పథకాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జువ్వాజీ పరశురాం గౌడ్, గోవిందుల సాయిలు, పెరుమళ్ళ వెంకన్న గౌడ్, బుద్దే విజయ్, చిన్నయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పున్నం హరీష్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడగల అమర్, అంకతి శ్రావణ్, పులి కొమురయ్య చుంచు చంద్రమౌళి దురిశెట్టి సతీష్ రమకాంత్ రంజిత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియామ్మ

- జిల్లాలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..
- భారీ కేక్ కట్ చేసి, సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం
- తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**ప్రజానావ, ఆదిలాబాద్ :** నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియామ్మ అని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మావలలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో,కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సోనియమ్మకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ప్రదాత, స్వరాష్ట్ర కాంక్షను నెరవేర్చిందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేలా స్వరాష్ట్రాన్ని ప్రకటించిన అమ్మ సోనియమ్మ కు సదా తెలంగాణ సమాజం రుణపడి ఉంటుందని అన్నారు. తెలంగాణ ప్రజలందరి పక్షాన, ఆదిలాబాద్ జిల్లా ప్రజల పక్షాన సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్ ఫ్రీ, 500 కె గ్యాస్ సిలిండర్ వంటి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏడాది పూర్తిచేసుకుంటున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటర్ రెడ్డి,అసెంబ్లీ కో-ఆర్డినేటర్ మహ్మద్ ఇర్ఫాన్, దామోదర్ రెడ్డి, గోవర్ధన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన్ కార్యదర్శి నాగరాజు వేముల, సురేష్,రాజేందర్ , గౌతమ్, కౌన్సిలర్ ముబారక్, ఖయ్యూం,టౌన్ వైస్ ప్రెసిడెంట్ %ూఎ%.అలీం,ఆదిత్య,ధృవ్, మహ్మద్ ఇర్ఫాన్, కిరణ్, ,ప్రభాకర్,అన్నం సంటెన్న,ఎదుల్లా స్వామి,చంటి,మాజి కౌన్సిలర్ మన్సూర్ ఖాన్, సమిఉల్ల ఖాన్,షేక్ రహీమ్,అబ్దుల్లా,సైఫ్ ఉద్దిన్, భగత్ సంగీత, జుబేదా సలీమ్,సింధు,కమర్, వెంకటేష్,దినేష్,మక్బుల్ ,అబ్దుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమ కెరటం, తాండూర్:కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం తాండూర్ మండల కేంద్రంలోని ఐబి లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఈసా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో ప్రధాన పాత్ర పోషించిన సోనియా గాంధీ ని తెలంగాణ ప్రజలు ఎప్పుడు మరిచిపోరు అని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోని దేశ ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోనాలలో వృద్ధులకు స్వేటర్ల పంపిణీ



**ప్రజానావ, నేరడిగొండ :** బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో సోమవారం సోనాల మండలంలో పార్టీ శ్రేణులతో కలసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వంద మంది వృద్దులకు స్వేటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు, తెలంగాణ ప్రజల కోరిక మేరకు నాడు పార్లమెంటులో బిల్లు పెట్టి తెలంగాణ ప్రజల కోరికను సకారం చేసిందన్నారు. అదేవిధంగా గాజుల పోతన్న గత కొన్ని సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూన్నారని వృద్ధులకు స్వేటర్లు పంపిణీ చేయడం చాలా సంతోషం అని రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోనాల పట్టణ అధ్యక్షులు చెట్లపెల్లి అనిల్ ,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల అరుణ రెడ్డి, సీనియర్ నాయకులు,విజయభాస్కర్ రెడ్డి, కసిరే పోతున్న ,రామయ్ రాము, శ్రీధర్, సత్యనారాయణ, రాజేష్, ఇసురు పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

మంగళవారం
10 డిసెంబర్ 2024

5


# దరఖాస్తులు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించి..





**ప్రజానావ, సిరిసిల్ల:**

- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, పరిష్కారానికి ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 56, జిల్లా సంక్షేమ అధికారికి 8, విద్యాశాఖకు 7, ఎస్డీసీకి 6, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ కు 5, వ్యవసాయ శాఖ, సెస్ కు 4 చొప్పున, ఉపాధి కల్పన శాఖకు 3, ఏరియా ఆసుపత్రి, నీటి పారుదల, ఎస్పీ ఆఫీస్, డీసీఎస్ఓ, ఎంపీడీవో కోనరావుపేట, ఈఈ ఆర్ డబ్ల్యూ ఎస్ కు రెండు చొప్పున, డీఎంహెచ్ఓ, డీఎండబ్ల్యూఓ, చేనేత జౌళి శాఖ, సీఈఓ జడ్పీ, ఫిషరీస్, వేములవాడ మున్సిపల్ కమిషనర్, మైన్స్, ఎంపీడీవో తంగళ్లపల్లి, ఎక్సైజ్ శాఖకు ఒకటి చొప్పున వచ్చాయి. మొత్తం 115 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేసేందుకే గ్రీవెన్స్ డే

- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- గ్రీవెన్స్ డేలో 23 ఫిర్యాదులు స్వీకరణ



**ప్రజానావ, సిరిసిల్ల:**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి ప్రతి ఫిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డేను ప్రతి సోమవారం ఉదయం10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహిస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారమయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి సన్మానం



**ప్రజానావ, వేములవాడ:**

వేములవాడ విలీన గ్రామం కొనాయిపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సాయిని అంజయ్య, రాజేశం ఆధ్వర్యంలో నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ అధ్యక్షుడు రోండి రాజు, వైస్ చైర్మన్ కనికరం రాకేశ్‌తో పాటు డైరెక్టర్లకు సోమవారం గ్రామ కూడలి వద్ద శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సేవచేసే భాగ్యం కల్పించిన పెద్దలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శీనన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి, రైతులకు ఏ ఆపద వచ్చినా ముందుండి వారి సమస్యను పరిష్కరిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులున్నారు.



## ఇన్ని రోజులుగా చెన్నమనేని ప్రజలను మోసం చేశారు

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా
- హైకోర్టు తీర్పుపై హర్షం

**ప్రజానావ, కోనరావుపేట:**

వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు ఇన్నిరోజులు ప్రజలను మోసం చేశారని కాంగ్రెస్ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. సోమవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. జర్మనీ పౌరుడైన మాజీ ఎమ్మెల్యే ఇన్నేళ్లుగా భారతదేశ పౌరుడిని అంటూ నమ్మిస్తూ ప్రజలను మోసం చేసి గతంలో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందారన్నారు. హైకోర్టు తీర్పుతో తను దాచి ఉంచిన అబద్ధాలు బట్టబయలయ్యాయన్నారు. ప్రజా నాయకుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేసిన పోరాటం ఫలితంగా రమేశ్ బాబు జర్మనీ పౌరుడేనని, రూ. 35 లక్షలు ఆది శ్రీనివాస్ కు చెల్లించాలని కోర్టు తీర్పునివ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజల నాయకుడు అని చెప్పుకునే రమేశ్ బాబు, ఇప్పుడు శాశ్వతంగా ఇంటికి వెళ్లే రోజులు వచ్చాయన్నారు. ఇన్ని రోజులుగా ప్రజలను మోసం చేసినందుకు వేములవాడ నియోజకవర్గ ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్లు నాగరాజు, ఆజీమ్ పాషా, ప్రభాకర్ రెడ్డి, నాగభూషణం, మల్లేశం వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, నాయకులు చేపూరి గంగాధర్, గొట్టే రుక్మిణి, బొర్ర రవీందర్, నరసింహచారి, రవీందర్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, అవధూత శ్రీధర్, దేవరాజ్, కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీయిజం వేరు.. రాజకీయం వేరు




- కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు అన్నల్ దాస్ భాను

**ప్రజానావ, సిరిసిల్ల:**

రౌడీయిజం వేరు.. రాజకీయాలు వేరని కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు అన్నల్ దాస్ భాను అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో సోమవారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని, ఆ తర్వాత రెండ్రోజులకు గతంలో బీ ఆర్ ఎస్ నాయకులు కొన్ని ఘటనల్లో పట్టుబడ్డ వారి పేపర్ క్లిప్పింగులతో ఎవరి పేర్లు పెట్టకుండా పోస్ట్ చేస్తే బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి అతిగా స్పందించారన్నారు. అక్కడితో ఆగకుండా తనపై కేసు పెట్టాలన్న ఉద్దేశంతో తన గురించి దుర్భాషలాడారని పేర్కొన్నారు. చట్టంపై తనకు నమ్మకం ఉందని, తాను చేసిన పోస్టును డిలీట్ చేయడం జరిగిందని తెలిపారు. కానీ చక్రపాణి అంతటితో ఆగకుండా ఇంకా తామే అధికారంలో ఉన్నామనుకొని తన ఇంటిపైకి ముగ్గురు వ్యక్తులను పంపి బెదిరించాడని భాను ఆరోపించారు. తనకు జిందం చక్రపాణి తో ప్రాణ బయం ఉందని, అందువల్ల తన ఇంటికి వచ్చి బెదిరింపులకు పాపడ్డ వ్యక్తులకు సంబంధించిన సీసీ పుటేజ్ తో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. రాజకీయం రాజకీయంగానే చేయాలని.. రౌడీయిజంగా కాదని హితవు పలికారు. తనకు చట్టాలపై నమ్మకం ఉందని, తనపై బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని భాను కోరారు. ఈ సమావేశంలో కత్తెర దేవదాస్, బొప్ప దేవయ్య, భీమవరపు శ్రీను, గడ్డం కిరణ్, దుబాల వెంకటేశం, అల్లం సాయి, స్వర్గం రాజు, మార్గం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోనరావుపేటలో ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ

- సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నేతలు



**ప్రజానావ, కోనరావుపేట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీని సోమవారం నిర్వహించారు. అలాగే తెలంగాణ ప్రజలకు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'గత పదేండ్ల విధ్వంస, నిర్బంధ, దొరల గడీ పాలనను బద్దలుకొట్టి కాంగ్రెస్ పార్టీకి.. ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టిన రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా కోనరావుపేట మండల ప్రజలకు పాదాభివందనాలు. గత పదేళ్లుగా కోనరావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నాతో పాటు నా అనుచరులను, నాయకులను ఎన్ని ప్రలోభాలు పెట్టినా.. ఎన్నో విధాలుగా బెదిరింపులకు గురిచేసినా అదరకుండా బెదరకుండా నాతో కలిసి ఉన్న నా కాంగ్రెస్ పార్టీ సైనికులకు పాదాభివందనాలు. వేములవాడ నియోజకవర్గంలో ఓడిపోతున్నా అని తెలిసి వారానికి రెండు రోజులు ఉంటాను అంటూ బతిమాలి ఓట్లు వేయించుకున్న దొర ఇప్పుడు ఎక్కడ? అదే మా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు' అని అన్నారు. పదేళ్ల విధ్వంస పాలన ఈ సంవత్సర కాలంలో సరి చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆరు నెలల కాలం పాటు ఎలక్షన్ కోడ్ ఉన్న కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఒకదాని వెంట ఒకటి 6 గారంటీలను నెరవేరుస్తూ ఉన్నామని, అయినా ప్రజలు ప్రతిపక్ష హొదా ఇస్తే బావ బామ్మర్దులు ఆ బాధ్యతను మరిచి ఇష్టారీతిన ప్రవర్తించడం తెలంగాణ సమాజం గమనిస్తుంన్నారు. రాబోయే పదేళ్లు కాంగ్రెస్ పార్టీదే అధికారమని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేస్తమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, చేపూరి గంగాధర్, నర్సింహా చారి, నందు గౌడ్, డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, మహమ్మద్ అజీమ్, బాశెట్టి నాగరాజు, సాసాల మల్లేశం, బొర్ర రవీందర్, దేవరాజు, యుత్ అధ్యక్షులు బండి ప్రభాకర్, అవధూత శ్రీధర్, పలు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాదుల ఆధ్వర్యంలో సోనియా జన్మదిన వేడుకలు



**ప్రజానావ, సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు సోనియా గాంధీ జన్మ దిన వేడుకలను పురస్కరించుకొని సోమవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయ వాది గుర్రం ఆంజనేయులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అవతరణకు ఎంతోమంది అడ్డుపడ్డా, సొంత పార్టీ వారు వ్యతిరేకించినా ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రసాదించిన ఘనత సోనియాగాంధీదేనని కొనియాడారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ అరాచ పాలనకు ముగింపు పలికి, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మరోసారి పగ్గాలు చేపట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎవ్వరికి మద్దతు ఇస్తుందో వారి వెంట నిలబడతామని, స్థానిక నేతలైన కేకే మహేందర్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంట ఉంటామని స్పష్టం చేశారు. గతంలోనూ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్, కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థి వెంటనే ఉన్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దేవరాజు మౌళి, రాజయ్య శ్రీనివాసరావు, చంద్రశేఖర్, రాకేశ్, కిషోర్, పర్ల శ్రీనివాస్, గోవర్ధన్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



**ప్రజానావ, వేములవాడ:**

వేములవాడ పట్టణంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ ఫెస్టివల్‌కు మండల విద్యాధికారి బన్నాజీ ముఖ్య అతిథిగా హాజరై పిల్లలు తీసుకొచ్చిన వంటకాలను రుచి చూశారు. అనంతరం పోషకాహార విలువను గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాతుల్ల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జరీనా, పట్టణ సీఆర్పీలు ఆకుల శ్రీనివాస్, నగేశ్ పాల్గొన్నారు.

## వేతనాలు పెంచాలని సమ్మె నోటీసు

**ప్రజానావ, వేములవాడ:** ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం సమ్మె నోటీసును సమగ్ర శిక్ష ఉద్యోగులు మండల విద్యాధికారి బన్నాజీకి అందజేశారు. గత 15ఏళ్లుగా చాలీచాలని వేతనంతో ఉద్యోగం చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ గతేడాది అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి నేరవేర్చకపోవడంపై సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు మంగళవారం నుంచి సమ్మె చేయనున్నట్లు ఆ నోటీసులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా నాయకులు ఎనుగందుల నగేశ్, ఆకుల శ్రీనివాస్, రాజు, సవిత, జయ చైతన్య, సంతోషి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**ప్రజానావ, వేములవాడ:**

వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. రాజన్న ఆలయం ముందు నుంచి మహంకాళి చౌరస్తా వరకు కాంగ్రెస్ జెండాలతో ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక బ్రిడ్జి వద్ద మహంకాళి గుడి చౌరస్తాలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేశ్, డైరెక్టర్లు వస్తాద్ కృష్ణ ప్రసాద్, కుమార్, నాయకులు కూరగాయల కొమురయ్య, నాగుల విష్ణు, ముంజ ఉమేందర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియా జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



ప్రజానావ, హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా గాంధీభవన్‌లో సోమవారం రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో పాటు కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జి దీపా దాస్ మున్షి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. అనంతరం కాటూరి రమేశ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రక్తదాతల ద్వారా సేకరించిన రక్తాన్ని అనాథ పిల్లలతో పాటు మధ్యతరగతి వాళ్లకు అందిస్తామని చెప్పారు. వీరివెంట డీసీసీ ఖైరతాబాద్ జనరల్ సెక్రెటరీ శ్యాంసుందర్ నాయుడు, ఖైరతాబాద్ ఆర్గనైజర్ సెక్రటరీ మచ్చల విష్ణు, బైండ్ల శ్రీనివాస్, జగదీశ్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



దహెగాంలో సోనియా జన్మదిన వేడుకలు

**ప్రజానావ, దహెగాం:** దహెగాం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గందె వెంకటేష్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటం ముందు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత సోనియా గాందికే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెమ్మకరి తోగేష్,నాయకులు కంభగౌని సంతోష్ గౌడ్, నాగేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, తిరుపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత

**ప్రజానావ, నర్సాపూర్ జి:** మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన సర్వే కార్యక్రమాల నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజు ప్రతిదీ యాప్ లో నమోదు చేయడంతో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేయడంలో జాప్యం జరుగుతుందని వాపోయారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమంలో గ్రామ కార్యదర్శిలను భాగస్వాములుగా చేయడం ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కొన్నింటిలో మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజు గ్రామపంచాయతీకి వచ్చి లైవ్ లొకేషన్ పెట్టడం నుండి మధ్యాహ్నం వరకు పారిశుద్ధ్య పనులు చేపట్టడం తర్వాత చేసిన పనుల నివేదికలు జూమ్ మీటింగ్ కోసం మండల కేంద్రానికి వెళ్లడం ఉపాధి హామీ పనులను సమీక్షించడం తదితర విషయాలను చేపట్టడంలో తీవ్ర ఇబ్బంది కి గురవుతున్నామని పేర్కొన్నారు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాక పీకల్లోతు అప్పుల్లో కూరుకున్నామని మా ఆవేదన ను అధికార యంత్రాంగం తో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పుష్పలతకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గొల్లమాడ కార్యదర్శి సంధ్య తురాటి కార్యదర్శి రాజు చాక్ పల్లి గ్రామ కార్యదర్శి నరేష్ కుమార్ తదితర గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహిళను కాపాడిన యువకులు

**ప్రజానావ, నర్సాపూర్ జి:** నర్సాపూర్ చెరువులో దూకి ఆత్మహత్య చేసేందుకు ప్రయత్నం చేసిన వివాహిత మహిళను యువకులు జాబీర్, కానిస్టేబుల్ కృష్ణ కాపాడారు. అనంతరం ఆసుపత్రికి తరలించడంతో వైద్యం చేసి ప్రాణం కాపాడే ప్రయత్నం చేస్తున్నామని వైద్యులు తెలిపారు. మహిళను కాపాడిన జాబీర్ కానిస్టేబుల్ కృష్ణను గ్రామస్తులు అభినందిస్తున్నారు.



# బహుజన లెఫ్ట్ పార్టీ మహాసభలను జయప్రదం చేయండి




**ప్రజానావ, నేరడిగొండ :** బిఎల్పి తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహా సభలు 14,15, డిసెంబర్ 2024న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ బిఎల్పి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరుడు కామ్రేడ్ (కృష్ణ స్వామి నగర్) లో నిర్వహించే సభలను జయప్రదం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్ల పోసవ్వ పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలో గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లుడుతూ తెలంగాణలో బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా 2018లో భారత ప్రధాన ఎన్నికల కమిషన్ ద్వారా రిజిస్ట్రేషన్ పొందిన బహుజనలెఫ్ట్పార్టీ-బిఎల్పి భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పొందుపరిచిన సామాజిక న్యాయం,సమగ్రాభివృద్ధి, స్వేచ్ఛా, సమానత్వం,సౌభ్రాతృత్వం ధృకృథంతో మార్క్సిజం-అంబేద్కరిజం సైద్ధాంతిక రాజకీయపునాది కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉత్పత్తి కులాలైన బిసి, ఎస్సీ, ఎస్టీ, మత మైనారిటీలు, అగ్రకుల పేదలైన బహుజన శ్రామిక ప్రజలకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో సమాన వాటా పంపిణీ చేయాలనే శాస్త్రీయ ఆలోచన రాజకీయ ఉద్యమ కార్యాచరణతో పనిచేస్తున్న బహుజనలెఫ్ట్పార్టీ (బహుజన కమ్యూనిస్టు) అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు జాదవ్ శాంతి,ఉప అధాక్షురాలు సెలవేణి శోబ,ఉమ్మడి జిల్లా నాయకులు కె భూపతి పాల్గొన్నారు.

# డీఎస్పీ ని కలిసిన బీజేపీ నాయకులు

**ప్రజానావ,ఆసిఫాబాద్ టౌన్ :** బీజేపీ నాయకులు ఆసిఫాబాద్ డీఎస్పీ కార్యాలయంలో సోమవారం డీఎస్పీ కరుణాకర్‌ను మర్యాదపూర్వంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్ , మాజీ వైస్ ఎంపీపీ మంగ పెంటయ్య, బిజెపి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జయరాజ్, బీజేపి సీనియర్ నాయకులు ప్రసాద్ గౌడ్, గటన్న తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం డేవిడ్

**ప్రజానావ,, ఆసిఫాబాద్ :** ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. సోమవా రం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వాంకిడి మండల కేంద్రంలో గల ఇందిరా నగర్ కాలనీకి చెందిన వైరగడే అమృత తనకు దివ్యాంగ పెన్షన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చింతల మానేపల్లి మండలం బాలాజీ అనుకోడ గ్రామానికి చెందిన అగునూరి లక్ష్మి తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణంలోని నూర్ నగర్ వాసులు తమ కాలనీలో సి. సి. రోడ్డు నిర్మించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం ధనురేటి గ్రామానికి చెందిన బుర్ర దేవక్క తన కూతురు దివ్యాంగురాలు అయినందున పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సిర్పూర్ టి మండలం లోనవెల్లి గ్రామానికి చెందిన జోనారి కమల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కావెంజర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కెరమెరి





మండలం సేవాపూర్ గ్రామానికి చెందిన సంగీత తనకు అంగన్ వాడి సహాయకురాలిగా ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణం జనకాపూర్ వార్డుకు చెందిన దేగల రవీందర్ తాను దివ్యాంగుడు అయినందున తనకు స్కూటీ మంజూరు కొరకు దరఖాస్తు అందజేశారు. పెంచికల్ పేట మండలం ఎల్కపల్లి గ్రామానికి చెందిన భక్తు లలిత తన భర్త పేరిట గల భూమిని తన పేరిట విరాసత్ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైనూర్ మండలం రాసిమెట్ట గ్రామానికి చెందిన పూసం కీర్తన తనకు గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతిలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణంలోని రాజంపేటకు చెందిన గొడిసెల లక్ష్మి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టి ఎమ్మార్పీఎస్ పోస్టర్ల విడుదల



**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :** ఎస్సీలను ఏబిసిడిగా విభజించాలని జనవరి 19 న హైదరాబాద్ లో జరిగే మాదిగల మహా గర్జన కు మద్దతుగా ఆసిఫాబాద్ జిల్లాలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని టి ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మన ధర్మయ్య మాదిగ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ సింహ గర్జనకు మద్దతుగా జిల్లాలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని , ఈ కార్యక్రమానికి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల తిరుపతి మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి మూతి లక్ష్మణ్ మాదిగ, నాయకులు మోతే మురళి , సరస్వతీ, హరీష్ , వంశి వడ్లూరి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**ప్రజానావ, అసిఫాబాద్ టౌన్ :** సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో జిల్లా కేంద్రంలోని డిసిసి జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు . ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాసాదే చరణ్ , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుండా శ్యామ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఆసిఫ్ అలీ, మాజీ ఎంపీపీ బొమ్మెన బాలేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గాదివేని మల్లేష్, ఎన్ ఎస్ ఐ అసెంబ్లీ ప్రెసిడెంట్ జమీర్ అహ్మద్, ఆసిఫాబాద్ టౌన్ ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్, నాయకులు షేక్ అసద్, కళావతి, గంగారం, బాలు, దీపక్, డాక్టర్ రమేష్, మారుతి, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడిలో ఘనంగా.



**ప్రజానావ, వాంకిడి :** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నూలే నారాయణ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నూలే నారాయణ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జమాల్పూర్ సుధాకర్, మండోకర్ దాదాజీ, దుర్గం ప్రశాంత్, సండే హనుమంతు, పెందూర్ మారుతి, మండోకర్ అనిల్, బొట్టుపల్లి జయరాం, వడై పాండురంగ, వడ్లూరి మొండి, వడ్లూరి ఎల్లయ్య, సామెల రమేష్, తేలివార్ ప్రకాష్, వసంతరావు, పురుషోత్తం, పాండు, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.



# పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :** ఇటీవల వర్షాల వల్ల రైతుల పంటలు చాలా దెబ్బ తిన్నాయనీ దీంతో రైతులకు అపర నష్టం వాటిల్లిందని రైతులను ప్రభుత్వమే అదుకొనేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ నాయకులు సోమవారం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో పత్తి పంట మొదటి స్థానంలో ఉంటుందని అదే సందర్భంలో వరి కూడా ప్రధానంగా ఉంటుందని, రెండు రోజులుగా కురిసిన వర్షానికి వరి,పత్తి వర్షాల వల్ల తడవడంతో రైతులకు చేతికి వచ్చిన పంట వర్షాల వలన తీవ్ర నష్టం జరిగిందని , పత్తి, వరి పంటను ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి బైక్ ర్యాలీని విజయవంతం చేయండి



**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :** 6 గ్యారంటీలు 66 మో సాలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల 10 తేదీ మంగళవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగు తుందని బిజెపి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జయ రాజ్ తెలిపారు. ఉదయం 11 గంటల నుండి 3 గంటల వరకు పార్టీ కార్యాలయం నుండి అసిఫాబాద్ పట్టణ విధుల గుండా జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో బిజెపి పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# వ్యభిచార గృహాలపై చర్యలు తీసుకోండి



**ప్రజానావ, అసిఫాబాద్ :** జిల్లాలో కొన్ని ప్రాంతంలో అంతర్గత వ్యభిచార గృహాలు నడుపుతున్నా వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్ , సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులు, యువతను ఆసరా చేస్తూ కొంత మంది వ్యక్తులు విచ్చలవిడిగా గంజాయి, మట్కా (సట్టా) బెల్ట్ షాపులు, నడుపుతూ యువతను మత్తులో వారి జీవితాలతో చెలగాటం మార్చుకుంటారు. యువత ఆ మత్తులో స్పృహ కోల్పోయి అనేక అరాచకాలకు పాల్పడుతూ తమ ప్రాణాలను కోల్పోతున్నడంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ప్రభుత్వం స్మగ్లర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టీకానంద్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చాపిడి శ్రావణి, దుర్గం నిఖిల్ గొడిసెల కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

